ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24-10.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ ప్రభుత్వ సంస్థలలో కొత్తగా నియమితులైన 51 వేల మందికి పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు 17వ విడత రోజ్‌గార్ మేళా లో నియామక పత్రాలను అందజేస్తారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఎర్నాకుళంలోని సెయింట్ థెరాసాస్ కళాశాల జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు.
3. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ DPM 2025ను విడుదల చేశారు.
4. ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న రాత్రి నవీ ముంబైలో జరిగిన మ్యాచ్ లో భారత్, న్యూజిలాండ్ పై 53 పరుగుల తేడాతో విజయం సాధించి, సెమీఫైనల్ కు చేరింది.

--------------------------

**MORN.PM ROZGAR MELA**

వివిధ ప్రభుత్వ సంస్థలలో కొత్తగా నియమితులైన 51 వేల మందికి పైగా యువతకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు 17వ విడత రోజ్‌గార్ మేళా లో నియామక పత్రాలను అందజేస్తారు. ఈ సందర్భంగా నియామకదారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ 17వ రోజ్‌గార్ మేళాకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రి అజయ్ తమ్తా హాజరవుతారు.

**NSD**

---------------------

**PRESIDENT KOTTAYAM**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఎర్నాకుళంలోని సెయింట్ థెరాసాస్ కళాశాల జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. నిన్న కేరళలోని పాలాలో సెయింట్ థామస్ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలకు రాష్ట్రపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి .... అక్షరాస్యత, విద్య, జ్ఞానం కేరళను అనేక మానవ అభివృద్ధి ప్రమాణాలలో అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా నిలిపిందని అన్నారు.

**బైట్ ... ద్రౌపది ముర్ము**

**NSD**

---------------------

**VAISHNAW-RAILWAYS**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో రైల్ భవన్‌లోని వార్ రూమ్ నుండి పండుగ సీజన్‌లో నడిచే ప్రత్యేక రైళ్ల స్థితిని సమీక్షించారు. రైల్వే స్టేషన్లలో పండుగ రద్దీని పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి వార్ రూమ్ ఏర్పాటు చేయబడింది. దేశవ్యాప్తంగా మూడు స్థాయిల వార్ రూమ్‌లు, డివిజన్ స్థాయిలో ఒకటి, జోనల్ స్థాయిలో ఒకటి, రైల్వే బోర్డు స్థాయిలో ఒకటి ఏర్పాటుచేసినట్లు మంత్రి చెప్పారు. ప్రధాన స్టేషన్‌లో ఒక మినీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. ఈ వ్యవస్థ అన్ని స్టేషన్ల సమన్వయ నిర్వహణకు వీలు కల్పిస్తుందని ఆయన అన్నారు.

**S/B ASHWINI VAISHNAV**

**NSD**

---------------------

**BANKING LAWS:**

బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టం కింద నామినేషన్‌కు సంబంధించిన కీలక నిబంధనలు వచ్చే నెల 1 నుండి అమల్లోకి వస్తాయి. ఈ నిబంధనలు డిపాజిటర్లకు వారి ప్రాధాన్యత ప్రకారం

నామినేషన్లు వేసే వెసులుబాటును కల్పిస్తాయని, నలుగురి వరకు నామినేట్ చేయడానికి కస్టమర్లకు వీలు కల్పిస్తాయని, డిపాజిటర్లు, వారి నామినీలకు క్లెయిమ్ పరిష్కారాన్ని సులభతరం చేస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------

**GOYAL-US**

భారత్, అమెరికా తమ వాణిజ్య చర్చలలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యాయమైన సమానమైన వాణిజ్య ఒప్పందం వైపు చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి వాణిజ్య కార్యదర్శి ఇటీవల అమెరికాను సందర్శించి తన సహచరులతో సమావేశమయ్యారని ఆయన అన్నారు. సమీప భవిష్యత్తులో రెండు దేశాలు అలాంటి ఒప్పందాన్ని కుదుర్చుకోగలవని గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్-EU స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఇతర వాణిజ్య సంబంధిత అంశాలపై చర్చలు జరపడానికి కేంద్ర మంత్రి ప్రస్తుతం జర్మనీలో ఉన్నారు.

**NSD**

---------------------

**RAJNATH- DPM RELEASED**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ న్యూఢిల్లీలో డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ DPM 2025ను నిన్న విడుదల చేశారు. కొత్త DPM వచ్చే నెల 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది. ఇది రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మూడు సర్వీసులు, ఇతర సంస్థల ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల ఆదాయ సేకరణ జరుపుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... కొత్త మాన్యువల్ - విధానాలను సులభతరం చేస్తుందని, పనితీరులో ఏకరూపత తీసుకువస్తుందని అన్నారు. కార్యాచరణ సంసిద్ధత కోసం సాయుధ దళాలకు అవసరమైన సేవలు అందించడంలో కూడా ఇది సహాయకారిగా ఉంటుందని అన్నారు. రక్షణ తయారీ, సాంకేతిక

రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు, స్టార్టప్‌లకు ఇది మరిన్ని అవకాశాలను అందిస్తుందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

**---------------------**

**GAGANYAAN LAUNCH READY**

గగన్‌యాన్ అన్‌క్రూడ్ టెస్ట్ ఫ్లైట్ మిషన్ G1 పై 90 శాతం పనులు పూర్తయ్యాయని, డిసెంబర్ మొదటి వారంలో వాటిని ప్రయోగించనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ తెలియజేశారు. నిన్న బెంగళూరులో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ... ఎస్కేప్ సిస్టమ్, పారాచూట్ మాడ్యూల్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, తదితర ఉప వ్యవస్థలతో కూడిన క్రూ మాడ్యూల్‌పై పరీక్షలు విజయవంతమయ్యాయని డాక్టర్ నారాయణన్ అన్నారు.

**బైట్ ... నారాయణన్, ఇస్రో చైర్మన్**

**NSD**

**---------------------**

**PM MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 26న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 127వ సంచిక. ఈ రోజు లోగా ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800-11-7800 కు డయల్ చేసి తమ అభిప్రాయాలు, సూచనలను తెలియజేయవచ్చు. నరేంద్రమోదీ యాప్, మై గవ్ ఓపెన్ ఫోరమ్ ద్వారా కూడా ప్రజలు తమ సూచనలు తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

---------------------

**WOMENS WORLD CUP CRICKET**

ఐసిసి మహిళల వన్డే క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా నిన్న రాత్రి నవీ ముంబైలోని డిపై పాటిల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో న్యూజిలాండ్‌ను 53 పరుగుల తేడాతో ఓడించి భారత్ సెమీఫైనల్లోకి చేరుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 49 ఓవర్లలో 3 వికెట్లకు 340 పరుగుల భారీ స్కోరు సాధించింది. మంధాన 109 పరుగులు, రావల్ 122 పరుగులు చేశారు. వర్షం కారణంగా డిఎల్ఎస్ ప్రకారం 44 ఓవర్లలో 325 పరుగుల లక్ష్యాన్ని విధిండంతో న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 271 పరుగులు మాత్రమే చేయగలిగింది.

**NSD**

---------------------

**EVE IMD-WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, తెలంగాణలలో రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

**MK** **MP-I**

**24.10.2025**

**MORN.PM ROZGAR MELA**

Prime Minister Narendra Modi will distribute more than 51 thousand appointment letters to newly recruited youth in various Government departments and organisations through video-conferencing this morning under the Rozgar Mela initiative.

The Prime Minister will also address the new appointees during the

event. This 17th Rozgar Mela will be graced by Union Minister Dr. Jitendra Singh and Minister of State for Road Transport and Highways, Ajay Tamta.

Rozgar Mela is a step towards fulfillment of the Prime Minister's commitment to accord highest priority to employment generation. It will play a significant role in providing meaningful opportunities to the youth for their empowerment and participation in nation building.

**Suparna/0351HRS**

**24.10.2025**

**VAISHNAW-RAILWAYS**

To ensure passenger convenience, Union Minister of Railways Ashwini Vaishnaw reviewed the status of special trains running during the festive season from the War Room at Rail Bhavan in New Delhi. He yesterday nteracted with officials and took stock of the railway's preparations ahead of Chhath Puja. The War Room has been set up to monitor and manage the festival rush at railway stations.

Mr Vaishnaw said, the arrangements include three levels of war rooms across the country, one at the Division level, one at the Zonal level and one at the Railway Board level. He said, at the Railway Board, both Division and Zonal fleets coordinate operations. The Minister said, additionally, a mini control room has been established at every major station. He said, this system enables coordinated management of all stations.

In addition to the regular train services, 1500 special trains will be run during the next three days with an average of 300 specials per day. Over a duration of 61 days, from 1st of this month to 30th of next month, more than 12 thousand special trains are being operated across the country.

**MK** **MP-I**

**24.10.2025**

**MORN. GAGANYAAN TEST-LAUNCH**

The Indian Space Research Organisation Chairman Dr V Narayanan has informed that 90 percent of the work on Gaganyaan uncrewed test flight mission G1 is over and they are set for launch in December first week. Speaking to media persons in Bengaluru yesterday, Dr Narayanan said that tests on Crew module with escape system, parachute module, communication systems and other subsystems are successful.

Vyomamitra humanoid will fly in the uncrewed Gaganyaan mission to low Earth orbit in December. The final crewed mission of Gaganyaan is targeted for the year 2027 when three Indian astronauts will travel to outer space and will be brought back.

Speaking about NISAR Earth Observation Satellite, the ISRO chairman informed that the payloads will be operational in another 10 to 15 days. On Bharatiya Antriksh Station, he said that the first Base module will be launched by 2028 and the ISRO is working on realising the space station by 2035.

Dr Narayanan further said that the NAVIC navigation satellite with the constellation of seven satellites will be ready by 2027. On Mars Lander Mission, he said configuration is under progress and will be submitted for approval in the days to come. On the next generation rocket multi stage launchers with the capability to lift 75 to 80 thousand kgs, Dr Narayanan said ISRO is working on the technology needed for human and deep space missions.

**cb/ Sudhindra/Bengaluru/0501HRS**

**MK** **MP-II**

**24.10.2025**

**GOYAL-US**

Union Minister of Commerce and Industry Piyush Goyal has said that India and the United States are making steady progress in their trade negotiations. In an interaction with Doordarshan, Mr. Goyal said both sides are actively engaged in talks, with teams from India and the US working closely to move discussions forward. He added that the Commerce Secretary recently visited the US and met his counterparts to push negotiations toward a fair and equitable trade agreement.

Mr. Goyal expressed optimism that the two countries could reach such an agreement in the near future.

The Union Minister is currently in Germany to hold discussions on the India-EU Free Trade Agreement and other trade-related matters.

**<><>BAIG/ANI/0400HRS**

**MK MP-I 24.10.2025**

**BANKING LAWS ACT**

The key provisions relating to nomination under the Banking Laws (Amendment) Act, 2025, will come into effect from 1st of the next month. The Ministry of Finance, in a statement said that the provisions will give depositors the flexibility to make nominations as per their preference, allowing the Customers to nominate up to four persons, simplifying claim settlement for depositors and their nominees. The act aims to strengthen governance standards in the banking sector, ensure uniformity in reporting by banks to the Reserve Bank of India, enhance depositor and improve audit quality in public sector banks.

**<><>CB/SAMARTH/DRISHTI/0548HRSA**

**MK : ABHISHEK MP-I 24.10.2025**

**PRESIDENT KOTTAYAM**

President Dropadi Murmu will proceed to Kochi today from Kottayam to attend the Jubilee celebrations of St. Therasas College in Ernakulam. A report from our correspondent:

**(V/C-SMITHY)**

***Kottayam, the Literary City of Kerala, continues to remain in high spirits over the visit of President Droupadi Murmu. A large number of people gathered along the roads yesterday to greet the President during her journey from Kottayam to Kumarakom. While inaugurating the platinum jubilee celebrations of St. Thomas College, Pala, the President commended Kottayam for its outstanding contributions in the field of education.***

***After the function, the President proceeded to Kumarakom, where she is staying overnight. The President is scheduled to leave for Kochi at 10 AM to attend a programme at St. Teresa's College, Ernakulam.***

***Smithy M Palluruthy, Akashvani News, Thiruvananthapuram***

***<><>***

**SMITHY M/THIRUVANANTHAPURAM/MAIL/0520**

**24.10.2025**

**RAJNATH- DPM RELEASED**

Defence Minister Rajnath Singh released Defence Procurement Manual (DPM) 2025 in New Delhi. New DPM will be effective from 1st of next month, which will facilitate the revenue procurement amounting to approx one lakh crore rupees by the three Services and other establishments under the Ministry of Defence.

Appreciating the efforts of his ministry and Headquarter Integrated Defence Staff for the revision of the manual, Mr Singh yesterday expressed confidence that the new manual will simplify the procedures, bring uniformity in functioning. He said it will also be helpful in providing goods and services required by the Armed Forces for operational preparedness. Mr Singh added that it will also provide more opportunities to Micro, Small, and Medium Enterprises and start-ups in the field of defence manufacturing and technology duly ensuring fairness, transparency and accountability in procurement.

On the occasion, Financial Advisor (Defence Services) Dr Mayank Sharma briefed overview of new DPM and highlighted the way the manual has been prepared in close consultation with the services and other stakeholders. Chief of Defence Staff General Anil Chauhan, Chief of the Naval Staff Admiral Dinesh K. Tripathi, Chief of the Army Staff General Upendra Dwivedi and Defence Secretary also attended the event.

**MK** **MP-II** **24.10.25**

**WOMENS WORLD CUP CRICKET**

In the ICC Women's ODI Cricket World Cup, India stormed into the semifinals after beating New Zealand by 53 runs at the DY Patil Stadium in Navi Mumbai last night.

Put in to bat first, Indian openers Pratika Rawal and Smriti Mandhana hit brilliant centuries to power India to a massive 340 for 3 in 49 overs in the rain-affected match. Mandhana scored 109, while Rawal made 122, as they shared a record-breaking 212-run opening stand, the highest for India in Women's World Cup history.

Chasing a revised DLS target of 325 from 44 overs, New Zealand managed 271 for 8 in the allotted overs, with Brooke Halliday top-scoring with 81 runs.

With this win, India now have six points from three victories and join Australia, England, and South Africa in the semifinals.

**<><>cb/BAIG/AFZAL/NET/0357HRS**

**PARAS EP I 23-10-2025**

**EVE IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued orange colour warning for heavy to very heavy rainfall over Coastal Karnataka, Kerala, Mahe, Andaman and Nicobar Islands tomorrow. IMD forecast heavy rainfall over Andhra Pradesh, Konkan, Goa, Maharashtra, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana during the next two days. The MET Department also forecast squally weather over southwestern parts of east central Arabian Sea and northeastern parts of southeast Bay of Bengal and adjoining areas tomorrow.

**<><>SAUMYA/RAHISUDDIEN/2040 HRS**